## త్వరగా డబుల్ ఇండ్లను కేటాయించాలి

### కలెక్టర్‌ని కోరిన కార్పొరేటర్ హేమ



కలెక్టర్ అనుదీప్‌ని కలిసి వినతి పత్రం అందజేస్తున్న సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్,జూన్ 24: సీతాఫల్ మండి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం సీతాఫల్ మండి కార్పొరేటర్ జిల్లా కలెక్టర్ అనుదీప్‌ను సోమవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. సీతాఫల్‌మండిలోని సుభాష్ చంద్రబోస్ నగర్‌లో ఖాళీగా ఉన్న డబుల్ ఇండ్లను లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. అలాగే ఎన్నికల ముందు ఎమ్మెల్యే పద్మారావు ఎస్సీ,ఎస్టీ సంఘం సభ్యులకు ఇచ్చిన హామీ మేరకు బాబూ జగ్జీవన్ రామ్, బీఆర్ అంబేద్కర్‌ల విగ్రహాల ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని కోరారు.

**డిప్యూటీ కమిషనర్‌తో భేటీ**

సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని కార్పొరేటర్ హేమ డిప్యూటీ కమిషనర్ సుభాష్‌రావును కోరారు.సికింద్రాబాద్ జీహెచ్‌ఎంసీ సర్కిల్ కార్యాలయంలో కార్పొరేటర్ డిప్యూటీ కమిషనర్‌ను కలిసి డివిజన్‌లో ఉన్న పెండింగ్ పనులు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు.

## కంటోన్మెంట్‌కు నిధులు మంజూరు చేయాలి

బొల్లారం,జూన్ 24:నగరంలో జరిగే బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 20కోట్ల నిధులు మంజూరు చేయడం అభినందనీయమని బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు.నిధుల కేటాయింపుల్లో ఇతర నియోజకవర్గాలకు ఇచ్చిన మాదిరిగానే కంటోన్మెంట్‌కు సైతం నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ విషయంలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ నియోజవర్గంలోని అన్ని ప్రముఖ దేవాలయాలకు నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేయాలని సూచించారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

### కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

బేగంపేట్, జూన్ 24: సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 17 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబాకర్ పథకంలో మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన ఆడపడుచుల పెండ్లికి చేయూత అందించి అండగా నిలవాలనే ఆలోచనతో దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక లక్ష నూటపదహార్లు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. లబ్ధి పొందిన వారు వారివారి పరిసరాల్లో అర్హులైన వారు ప్రతి ఒక్కరూ ఉపయోగించుకునే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ కార్పొరేటర్ కొలన్ లక్ష్మీబాల్‌రెడ్డి,మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, రాంగోపాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

## రేపు ఉజ్జయినీ మహంకాళి బోనాల జాతర ఏర్పాట్లపై సమీక్ష

### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌ను ఆహ్వానించిన ఆలయ ఈవో

బేగంపేట్, జూన్ 24: ఆషాడ మాస బోనాల ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై ఈ నెల 26న మహంకాళి దేవాలయం ప్రాంగణంలో సమన్వయ సమావేశం నిర్వహించనున్నామని మహంకాళి దేవాలయం ఈవో గుత్తా మనోహర్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను సోమవారం ఆయన నివాసం వద్ద కలిసి ఆహ్వానించారు. 26న ఉదయం 10 గంటలకు మహంకాళి ఆలయ సమావేశ మందిరంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశామన్నారు. అంతకు ముందు ఆలయ పండితులు ఎమ్మెల్యేకు ప్రసాదం అందజేసి వేద మంత్రాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లికార్జున్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు ఆహ్వానం పలుకుతున్న ఈవో, వేదపండితులు

## మేడిబావిలో అక్రమ కట్టడాలు కూల్చివేత



మేడిబావిలో అక్రమ కట్టడాన్ని కూల్చివేస్తున్న సిబ్బంది

సికింద్రాబాద్,జూన్ 24 :సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని మేడిబావిలో అక్రమ నిర్మాణాన్ని సికింద్రాబాద్ జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చి వేశారు. కొన్ని రోజులుగా అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టారు.సికింద్రాబాద్ జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్,డిప్యూటీ కమిషనర్ సుభాష్‌రావుల ఆదేశాలతో స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం అధికారులు కూల్చివేశారు. అక్రమ కట్టడాలపై కొరడా ఝళిపిస్తామన్ని టౌన్ ప్లానింగ్ అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ ఏసీపీ రజిత, అధికారులు సరిత, ప్రకాష్, మౌనిక, నాగయ్య, ఆంజనేయులు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



కంటోన్మెంట్ బోర్డు కార్యాలయం ఎదుట అధిక నీటి బిల్లులు తగ్గించాలంటూ నినాదాలు చేస్తున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు భానుక మల్లికార్జున్ తదితరులు

## కంటోన్మెంట్‌లో అధిక నీటి బిల్లులు తగ్గించాలి

బొల్లారం,జూన్ 24:కంటోన్మెంట్‌లో అధికంగా వస్తున్న నీటి బిల్లులను తగ్గించాలని బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు భానుక మల్లికార్జున్ డిమాండ్ చేశారు.అధికంగా వస్తున్న నీటి బిల్లులను తగ్గించాలని సోమవారం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో నీటి విభాగం అధికారులను కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం భానుక మల్లికార్జున్ మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి 10వేల లీటర్లలోపు ఉచిత నీటి సరఫరా అందించారని,ఇప్పుడు ఉచిత నీటి కనెక్షన్ దారులు అధికంగా వచ్చిన బిల్లులను,కొంత మందికి నీటి సరఫరా రాకపోయినా బిల్లులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు.బోర్డు అధికారులు సమస్యను పరిష్కరించి అధిక బిల్లులను వెంటనే మాఫీ చేసి ఉచిత నీటి సరఫరాను అందించాలని కోరారు

## రోగులకు ఇబ్బందులు లేకుండా.. ప్రత్యామ్నాయ చర్యలు



హెచ్‌ఓడీలతో నిర్వహించిన సమావేశంలో డాక్టర్ రమేశ్‌రెడ్డి, డాక్టర్ రాజారావు

బన్సీలాల్‌పేట్, జూన్ 24 : జూనియర్ డాక్టర్ల సమ్మె కారణంగా రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టామని గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.రాజారావు అన్నారు. సోమవారం ఉదయం ఆయన ప్రధాన భవనం, బయటి రోగుల విభాగం, అత్యవసర సేవల విభాగం, ఐసీయూ విభాగాలను సందర్శించారు. అక్కడి వైద్యులు, సిబ్బందితో మాట్లాడారు. విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. అత్యవసర శస్త్ర చికిత్సలను ఆపొద్దని సూచించారు. ఎలాంటి సమస్య వచ్చినా తనను సంప్రదించాలని కోరారు. గాంధీ దవాఖానలో రోజువారి వైద్య సేవలకు ఎలాంటి ఇబ్బంది కలగలేదని, బయటి రోగులకు, ముఖ్యమైన అన్ని వార్డులలో చికిత్స పొందుతున్న రోగులకు ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, కాంట్రాక్ట్ సహాయ ప్రొఫెసర్లు, సీనియర్ ఎస్ఆర్‌లు, సీనియర్ పీజీల సేవలను వినియోగిస్తున్నామని ఆయన తెలిపారు.

**హెచ్‌ఓడీలతో అత్యవసర సమావేశం :** జూనియర్ డాక్టర్ల సమ్మె కారణంగా తీసుకోవాల్సిన చర్యల గురించి గాంధీ దవాఖానలో అన్ని విభాగాల హెచ్‌ఓడీలతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.రమేశ్‌రెడ్డి, దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.రాజారావు మాట్లాడుతూ జూడాల సమ్మె కారణంగా ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లకు సెలవులను రద్దు చేశామని, ఇతర మెడికల్ కాలేజీలకు వెళ్ళి నిర్వహించే తనఖీలను వాయిదా వేయాలని, ప్రతి ఒక్క రూ విధులకు హాజరుకావాలని ఆదేశించామన్నారు.

### ఆరు నెలలు గడిచినా ప్రభుత్వంలో..

## విద్యపై పూర్తి నిర్లక్ష్యం

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 24: పోరాడి సాధించుకున్న తెలంగాణలో విద్యాశాఖ మంత్రి జాడ లేకపోవడం సిగ్గుచేటని తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ (టీఎస్‌పీ) రాష్ట్ర అధ్యక్షుడు బారి అశోక్‌కుమార్ మండిపడ్డారు. ఆరు నెలలు గడిచినా ప్రజా ప్రభుత్వంలో విద్యపై పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేసిందని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విమర్శించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అంతకంటే ఎక్కువ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యారంగంపై అసలు దృష్టిపెట్టలేదని ఆరోపించారు. విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఇష్టానుసారంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఆర్థిక దోపిడీ చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఇలాగే కొనసాగితే పేద, బలహీనవర్గాల విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి, తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని విద్యార్థి సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.



బారి అశోక్‌కుమార్


## పోలీసు వ్యవస్థపై నమ్మకం పెరగాలి



డీఎస్‌ఎంకాలనీలో స్థానికులతో మాట్లాడుతున్న డీసీపీ సురేష్‌కుమార్

అమీర్‌పేట్, జూన్ 24: అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో పోలీసులు సమర్థవంతంగా వ్యవహరించాలని బాలానగర్ డీసీపీ సురేష్‌కుమార్ అన్నారు. ప్రజల్లో పోలీసు వ్యవస్థపై నమ్మకం మరింత పెరిగేలా చూసుకోవాల్సిన బాధ్యతను ప్రతి పోలీసు స్వీకరించాలన్నారు. బాలానగర్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన తరువాత సోమవారం సాయంత్రం సనత్‌నగర్ పీఎస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీఎస్‌లో కొనసాగుతున్న విభాగాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా డయల్ 100 కాల్స్‌కు పీఎస్ సిబ్బంది స్పందిస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం పీఎస్‌కు చెందిన పెట్రోలింగ్ వాహనాల్లో బాలానగర్ ఏసీపీ హనుమంతరావు, సనత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ పురేందర్‌రెడ్డిలతో కలిసి సనత్‌నగర్‌లోని జెక్‌కాలనీ, ఎస్ఆర్టీ క్వార్టర్స్, డీఎస్‌ఎంకాలనీ, అల్లాఉద్దీన్ కోఠి ప్రాంతాలను సందర్శించారు. తన పర్యటనలో భాగంగా స్థానికులతో మాట్లాడిన డీసీపీ శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘి క కార్యకలాపాల కట్టడికి పౌరులు తమ పూర్తి సహకారాన్ని అందించాలని డీసీపీ కోరారు.

## అర్హులైన వారికి ఇండ్లను కేటాయించాలి



సికింద్రాబాద్ ఆర్డీవో దశరథ్‌కు వినతి పత్రం అందజేస్తున్న మర్రి శశిధర్‌రెడ్డి

బేగంపేట్, జూన్ 24: సనత్‌నగర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో నిర్మాణం పూర్తై లబ్ధిదారులకు కేటాయించకుండా ఉన్న ఇండ్లను అర్హులైన వారికి వెంటనే కేటాయించాలని సనత్‌నగర్ నియోజకవర్గం బీజేపీ నాయకులు ,ఆ పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు మర్రి శశిధర్‌రెడ్డి సోమవారం సికింద్రాబాద్ ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారురు. నియోజకవర్గంలోని ఎన్‌బీటీనగర్, ఓల్డ్ పాటిగడ్డ, బండమైసమ్మనగర్, సీసీనగర్, న్యూబోయిగూడ,కస్తూర్బానగర్ తదితర ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలు పూర్తై ఉన్నాయని వాటికి అర్హులైన వారికి సర్వే చేయడం కూడా జరిగిపోయిందని వెంటనే వాటిని పంపిణీ చేయాలని ఆయన ఆర్డీవో దశరథ్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దయానంద్, మర్రి పురురారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యం



మహమ్మద్ ఫయాజ్ (ఫైల్)

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 24: పెళ్లి సంబంధం కుదుర్చుకుని, పెళ్లికి సంబంధించిన వ్యవహారాల గురించి మాట్లాడుతుండగా, ఇంటి నుంచి వెళ్లిన యువకుడు అదృశ్యమైన ఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్త్ లాలాగూడలోని జామియా మసీదు సమీపంలో ఉండే మహమ్మద్ ఫయాజ్ బీఫ్ వ్యాపారం చేస్తున్నాడు. ఫయాజ్‌కు అతడి సోదరుడు పెళ్లి సంబంధం తీసుకురాగా, ఫయాజ్‌కు పెళ్లికూతురు నచ్చడంతో, అది నిశ్చయమైంది. గత నెల 30న ఇంట్లో కుటుంబసభ్యులు పెళ్లి వ్యవహారాల గురించి మాట్లాడుతుండగా, రాత్రి పదకొండు గంటలకు వెళ్లి ఇప్పటి వరకు తిరిగి రాకపోవడంతో బంధువులు, సన్నిహితులందరినీ వాకబు చేశారు.

అయినా ఫలితం లేకపోవడంతో సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ట్రాఫిక్ సమస్యను పరిష్కరించండి

అంబర్‌పేట, జూన్ 24 : నల్లకుంట డివిజన్ కూరగాయల మార్కెట్‌లో నెలకొన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ నల్లకుంట సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో అసిస్టెంట్ కమిషనర్ శ్రీవాత్సవకు వినతిపత్రాన్ని అందజేశారు. కూరగాయల మార్కెట్ రోడ్లలో 50, 60 ఫీట్ల రోడ్డు కూరగాయల వ్యాపారస్తులు బండ్లను పూర్తిగా రోడ్డుపై పెట్టడంతో ఆ రోడ్డు 25, 30 ఫీట్లకు తగ్గిపోయిందని చెప్పారు. మెయిన్‌రోడ్డు నుంచి లోపలకు వచ్చే కార్లు డివైడర్‌కు ఢీకొంటున్నాయన్నారు.



## దివ్యాంగులకు బ్యాటరీ వాహనాలు అందజేత

కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) పథకంలో భాగంగా సనత్‌నగర్ జెక్‌కాలనీలోని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20 మంది దివ్యాంగులకు బ్యాటరీతో నడిచే బైక్‌లను అందజేశారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలానికి చెందిన దాదాపు 20 మంది దివ్యాంగులు కనీసం నడవలేని స్థితిలో ఉన్న విషయం తమ ఫౌండేషన్ దృష్టికి రావడంతో వారందరికి జెక్‌కాలనీలోని తమ కార్యాలయంలో అందజేశామని ఎస్ఆర్ఆర్ ఇన్‌ఫ్రా అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ప్రతి యేటా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. - అమీర్‌పేట్

# కంటోన్మెంట్ అభివృద్ధికి కృషి

- కంటోన్మెంట్ బోర్డు బ్రిగేడియర్ అధ్యక్షతన బోర్డు సమావేశం
- తిరుమలగిరిలో డంపింగ్ యార్డును తరలించాలి
- బ్రిగేడియర్‌ను కోరిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేశ్



బోర్డు సమావేశంలో పాల్గొన్న బ్రిగేడియర్ సోమ శంకర్,సీఈఓ మధుకర్, నాయక్,ఎమ్మెల్యే శ్రీ గణేష్

బొల్లారం,జూన్ 24:ప్రజా సమస్యల పరిష్కారం కోసం పలు దశలలో చేపట్టిన అభివృద్ధిపై సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు వేరిడ్ పాలక మండలి సభ్యుల సమావేశం సోమవారం బోర్డు కార్యాలయంలో జరిగింది.బ్రిగేడియర్ సోమ శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా శ్రీ గణేష్ మొదటి సారి సమావేశానికి హాజరుకావడంతో బ్రిగేడియర్ సోమశంకర్,సీఈఓ మధుకర్ నాయక్‌లు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు అంశాలపై చర్చ జరిగింది.

- కంటోన్మెంట్ బోర్డు పరిధిలో 122 మంది ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు. కారుణ్య నియామకాలు చేపట్టి 22 మందిని భర్తీ చేసేందుకు కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి తీర్మానించింది.
- బొల్లారం కంటోన్మెంట్ జనరల్ దవాఖానను డయాగ్నోస్టిక్ హబ్‌గా మార్చాలని, ఆరోగ్య శ్రీ సదుపాయం,ఉచిత మందుల పంపిణీ చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ కంటోన్మెంట్‌లో నెలకొన్న ప్రజా సమస్యలపై బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ సోమ శంకర్‌కు వినతి ప్రతం అందజేసి ప్రజా సమస్యల అంశాలపై చర్చించారు.
- ఏడో వార్డు పరిధిలోని తిరుమలగిరిలో కమ్యూనిటీ హాల్ పునర్నిర్మాణం చేపట్టి అందుబాటులోకి తీసుకురావా లన్నారు.
- ఎనిమిది వార్డులకు సంబంధించిన చెత్తను తిరుమలగిరి డంపింగ్ యార్డుకు తరలించడం వలన సమీప బస్తీ,కాలనీ వాసులు తీవ్ర అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని,డంపింగ్ యార్డును అక్కడి నుంచి వేరే ప్రాంతానికి తరలించాలన్నారు.
- లేని పక్షంలో ఏ వార్డుకు సంబంధించిన చెత్తను ఆ వార్డులోనే డంప్ చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.
- కంటోన్మెంట్ నియోజకవర్గం వ్యాప్తంగా మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్లను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్మించేందుకు స్థలాన్ని కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తానమ న్నారు.ఈ కార్యక్రమంలో బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ,బోర్డు అధికారులు పాల్గొన్నారు.

## అమ్మవారికి లక్ష పుష్పార్చన



మోండా కుమ్మరిగూడలో శ్రీ రాజ రాజేశ్వరి దేవి ఆలయంలో సోమవారం లక్ష పుష్పార్చన పూజలు ఘనంగా జరిగాయి. వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈఓ విఠలయ్య, అభివృద్ధి కమిటీ సభ్యులు వీరలక్ష్మి, ఎస్ఎస్ కుమారి, గున్నాల ప్రభావతి, లలితా పారాయణ సత్సం గ్ అధ్యక్షురాలు విజయ లక్ష్మి, కార్యదర్శి రాజేశ్వరి, కోశాధికారి అన్నపూర్ణ తదితరులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. - మారేడ్‌పల్లి, జూన్ 24:

## యోగాతో ఒత్తిడిని జయించవచ్చు

బన్సీలాల్‌పేట్, జూన్ 24 : ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా శారీరక ఒత్తిడిని జయించి, మానసిక ప్రశాంతతను పొందవచ్చని యోగా మాస్టర్ బి.రాజశేఖర్ రెడ్డి అన్నారు. 'సంస్కృతి ఫౌండేషన్' ఆధ్వర్యంలో సోమవారం పద్మారావునగర్‌లోని సర్దార్ పటేల్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులకు యోగా ఆసనాలను నేర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.హేమలత, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.అమర్నాథ శర్మలు యోగా గురువులను సన్మానించారు. ఈ శిబిరంలో 'సంస్కృతి ఫౌండేషన్' ప్రతినిధులు క్షీరసాగర్, సుహాసిని, కళాశాల అధ్యాపకుడు అమర్ సింగ్, పరిపాలనాధికారి రాహుల్ యాదవ్, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

అడ్డగుట్ట, జూన్ 24 : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత అన్నారు. డివిజన్ పరిధిలోని అమర్ టాకీస్ చౌరస్తాలో రహదారిపై డ్రైనేజీ నిత్యం పొంగిపొర్లుతుందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి సమస్యను తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ రాసూరి సునీత సంబంధిత అధికారులతో కలిసి సోమవారం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... డ్రైనేజీ సమస్య పూర్తిగా పరిష్కారం కావాలంటే తక్షణమే నూతన పైపులైన్ వేయాలని, ఆ దిశగా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులు ఆదేశించారు. ప్రజలు స్థానికంగా ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకొస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంజరి సతీష్‌కుమార్, జలమండలి అధికారులు, బస్తీవాసులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత రమేష్

### నామినేటెడ్ పదవుల్లో మాదిగలకు

## సముచిత స్థానం కల్పించాలి

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 24: తెలంగాణ రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల భర్తీలో మాదిగలకు సముచిత స్థానం కల్పించాలని తెలంగాణ మాదిగ యూత్ జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్, ఓయూ జేఏసీ చైర్మన్ వడ్డె ఎల్లన్న కోరారు. ఈ మేరకు టీజేఎస్ అధినేత ప్రొఫెసర్ కోదండరాంను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎల్లన్న మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు నామినేటెడ్ పదవుల్లో న్యాయం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సైతం మాదిగలే ముందుండి పోరాడారని గుర్తు చేశారు. త్వరలో రాష్ట్రంలో నియమించబోయే యూనివర్సిటీల వైస్ చాన్స్‌లర్ పోస్టుల్లో కనీసం మూడు మాదిగలకు కేటాయించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలన్నారు.


IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT :: MEDCHAL
O.S. No. 61 of 2016

Between:-
Mallavaram Lakshmi ...Plaintiff
And
R.Mani Bai @ P.Rukmani Bai & Others ...Defendants

To,
1. P.J Padmaja, D/o. Late. Smt. R.Mani Bai @ P.Rukmani, Aged about:-58 years, Occ:- Household,
2. P.J Shylaja, D/o. Late. Smt.R.Mani Bai @ P.Rukmani, Aged about:- 52 years, Occ:- Household,
Defendants No.6 & 8 are R/o. H.No. B-17, Burton Road, Bollarum Secunderabad- 500 010.

Please take notice that the above-named Plaintiff has filed the above suit against you for cancellation and other reliefs against you and others in the above case before the Hon'ble court and the above said suit is posted on **12-07-2024 at 10:30 AM** for your appearance either in person or through. an advocate, failing which the case will be decided in your absence as per law.

// By order of Hon'ble court //
Sd/-
M.RAGHAVENDER REDDY
Advocate
H.No.5-65/1, Poodur Village, Medchal Mandal, Medchal- Malkajgiri District - 501401.